


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 9 జూన్ 2025 పేజీలు 8






మసులా బీచ్ ఫెస్టివల్

# అద్భుతః

- నాలుగు రోజుల పాటు ఆనందాల హేల.. లక్షలాది పర్యాటకుల సందర్శన
- సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్, అమ్యూజ్మెంట్ రైడ్స్..
- దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల నుంచి సీ కయాకింగ్, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు..
- బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో విజయవంతం అయిన మంత్రి కొల్లు రవీంద్ర.

2లో

# మహనీయుడు

## బాబూ జగజ్జీవన్ రామ్

అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం

జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తి దాయకం

ముఖ్య అతిథులుగా హాజరైన పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు

కృష్ణలంక రాణిగారి తోటలో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ

వివరాలు 2లో



# ఎఫ్ఎసి తహసీల్దార్లతో ఇబ్బందులు



రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం, అవినీతి...

ఎఫ్ఎసిల అండదండలతో ఇసుక మట్టి అక్రమ రవాణా......

ఎఫ్ఏసీ తహసీల్దార్ల తీరుతో రెవిన్యూ డివిజనల్ అధికారికి చుక్కలు......

జగ్గయ్యపేట జూన్ 8 మేజర్ న్యూస్ : నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం ఏడు మండల రెవెన్యూ కార్యాలయాలు కలవు వీటిలో నందిగామ పెనుగంచిప్రోలు రెండు మండలాలకు మాత్రమే

మిగతా 2లో

పెళ్లి కోసం మధ్యవర్తులను ఆశ్రయించే

# యువకులకు షాక్

- భర్త పిల్లలున్నా మరో పెళ్లి చేసుకున్న గృహిణి
- కృష్ణలంక సీఐ నాగరాజు ప్రత్యేక చొరవతో వాస్తవాలు వెలుగులోకి...



కృష్ణలంక మేజర్ న్యూస్ : పెళ్లి సంబంధాల కోసం మధ్యవర్తులను నమ్మే యువకులకు పెద్ద షాక్. భర్త, పిల్లలు ఉన్నప్పటికీ పెళ్లి కాలేదని మాయమాటలు చెప్పి అనంతపురం యువకుడిని ఇబ్రహీంపట్నానికి చెందిన గృహిణి మోసం చేసింది. సీఐ నాగరాజు ప్రత్యేక చొరవతో వివరాలు వెలుగులోకి వచ్చాయి. పెళ్లి చేసుకునే ప్రయత్నంలో అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువకుడు విజయవాడలోని మధ్యవర్తులను ఆశ్రయించాడు. ఇతని వాలకాన్ని చూసిన మధ్యవర్తి తనకు తెలిసిన ఒక యువతికి పెళ్లి కాలేదని, తల్లిదండ్రులు లేరని, ఎదురు కట్నం ఇచ్చి తనకు నగదు ఇస్తే పెళ్లి చేస్తానని నమ్మించాడు. అతని నుంచి లక్షల రూపాయలు తీసుకుని అనంతపురం జిల్లాలో పెళ్లి చేశారు. పెళ్లయిన రెండు రోజులకే పెళ్లికూతురు తన నాయనమ్మ మరణించిందని కొత్త నాటకాన్ని ప్రదర్శించింది. ఆ అమాయక భర్త నిజమే కాబోలని తన భార్యను తీసుకుని విజయవాడ బస్టాండ్ కు చేరుకున్నాడు. బస్టాండ్‌లో వాష్ రూమ్ కి వెళతానని చెప్పిన ఆ మాయలేడి ఎంత వెతికినా కనపడక పోవడంతో కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల విచారణలో

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

### పెళ్లి కోసం మధ్యవర్తులను ఆశ్రయించే యువకులకు షాక్

ఇబ్రహీంపట్నానికి చెందిన ఈ మాయలేడి మధ్యవర్తుల ద్వారా ఈ పెళ్ళి చేసుకుందని, అతని నుంచి భారీ మొత్తంలో నగదు పొందిందని తెలిసింది. పెళ్ళి చేసిన మధ్యవర్తి, పెళ్ళి చేసుకున్న ఆ గృహిణి పరారీలో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. ఇటువంటి వివాహాల విషయంలో జాగ్రత్త వహించాలని పోలీసులు చెబుతున్నారు.

### మసులా బీచ్ ఫెస్టివల్ అద్భుతః



**మచిలీపట్నం మేజర్ న్యూస్** : మంగినపూడి బీచ్‌లో ఈ నెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నిరాటంకంగా నిర్వహించిన మసులా బీచ్ ఫెస్టివల్ అద్భుతః అనేలా నిర్వహించారు. ఎండా లేదు.. వానా లేదు.. ట్రాఫిక్ లేదు.. మరొకటి లేదు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లక్షలాది పర్యాటకుల ఆనందానికి ఏదీ అడ్డు లేదు. జూన్ 5వ తేదీ తొలిరోజు సాయంత్రం గేట్ ఆఫ్ అమరావతి ఐకానిక్ టవర్, వంద అడుగుల జాతీయజెండా ఆవిష్కరణతో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ ఇతర ఉన్నతాధికారులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండవ రోజు నుంచి కబడ్డీ, వాలీబాల్, సీ కయాకింగ్ ఆటల పోటీలు.. బుల్లి, వెండి తెర నుంచి సినీ తారల సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులో వివిధ రకాల వంటకాల రుచులు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, సముద్రంలో బోట్ రైడింగ్ వంటి అమ్యూజ్మెంట్ రైడ్స్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటితో పాటుగా చిన్న పెద్ద తేడా లేకుండా వినోదాలను అందించే జెయింట్ వీల్, ట్రైన్, విమానం, కొలంబస్, అడ్వెంచర్ స్పోర్ట్స్, రోల్డ్ గోల్డ్ నగలు కలంకారి, ఆప్కో చేనేత వస్త్రాలు, కొండపల్లి, లేపాక్షి బొమ్మలు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బందరు లడ్డు, బందరు హల్వా, బాదం పాలు, కాకినాడ ఖాజా, స్మోక్ బిస్కెట్స్, గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు తదితర స్టాల్లు పర్యాటకులను ఆకర్షించాయి. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధిక మొత్తంలో తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రాంగణంలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు నిర్వహించేలా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. చిన్నపిల్లలు తప్పిపోకుండా ముందు జాగ్రత్తగా 5 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక గుర్తింపు టోకెన్లు అందించారు.



జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మంగినపూడి బీచ్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో మసులా బీచ్ ఫెస్టివల్ 2025 పేరుతో జిల్లా యంత్రాంగం సహకారంతో బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు సహకారంతో వచ్చిన పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించి మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించడంలో విజయవంతం అయ్యారనే చెప్పవచ్చు. బీచ్ ఉత్సవాలకు హాజరైన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ, పురపాలక పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖల మంత్రులు కందుల దుర్గేష్, పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, శాప్ చైర్మన్ రవి నాయుడు, 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ మసులా బీచ్ ఫెస్టివల్ ఉత్సవాలకు మంత్రముగ్ధులై, ఉత్సవాలను మంత్రి కొల్లు రవీంద్ర చాలా గొప్పగా నిర్వహించారని కితాబిస్తూ, మంగినపూడి బీచ్ భవిష్యత్తులో తప్పకుండా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, అందుకు తమ వంతు సహకారం అందిస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలోని ప్రజలందరి దృష్టిని మచిలీపట్నం వైపు మరల్చేలా విజయవంతంగా నిర్వహించిన ఈ మసులా ఫెస్టివల్ 2025, మంగినపూడి బీచ్ అభివృద్ధికి మార్గం ఏర్పడిందని, బీచ్ అభివృద్ధి చెందడానికి ఎంతో సమయం పట్టదు అనడంలో ఎలాంటి సందేశం లేదు.



# మహనీయుడు బాబూ జగజ్జీవన్ రామ్







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** అటు స్వాతంత్రోద్యమంలో మహాత్మాగాంధీకి, ఇటు రాజ్యాంగ రచన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కి చేదోడు వాదోడు వుంటూ సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు మాజీ ఉపప్రధానమంత్రి బాబు జగజ్జీవన్ రామ్, ఆయన అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తి దాయంగా నిలుస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందా కష్ణ మాదిగ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం కృష్ణలంక రాణి గారితోటలో మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. అనంతరం మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలందర్నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, స్వరాజ్యం వచ్చిన తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ స్ఫూర్తి వంతమైన సేవలు దేశానికి బాబూ జగజ్జీవన్ రామ్ అందించారని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం, వెనకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు జగజ్జీవన్ రామ్ అన్నారు. బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన కడియాల నాగుని అభినందించారు. అదే విధంగా మందా కృష్ణ మాదిగ తో వున్న తన స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు. మందా కృష్ణ మాదిగ తో చర్చించిన తర్వాతే తను ప్రజాజీవితంలోకి అడుగుపెట్టినట్లు వివరించారు. తన జీవితాన్ని ఉద్యమానికి అంకితం చేసిన ప్రజానాయకుడు మందా కృష్ణ మాదిగతో ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా ఆనందంగా వుందన్నారు. ఈ మధ్య కాలంలో ప్రజల మధ్య నుంచి ఉద్భవించిన మహానాయకుడు కృష్ణ మాదిగ అంటూ ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చంద్రబాబు నాయుడు పాదయాత్ర చేసే సమయంలో ఆ పాదయాత్ర విజయవాడ చేరే వరకు తన అనుచరులతో అండగా నిలబడ్డారన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తించే స్థాయికి మందా కృష్ణ మాదిగ ఎదిగాడంటే, ఆ ఉద్యమం వెనక నిబద్ధత, నిజాయితీ వుండటమే కారణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు మందా కృష్ణ మాదిగ అండగా నిలబడ్డారు. అంతకంటే ముందు ఎన్టీఆర్ కి బాబూ జగజ్జీవన్ రామ్ మంచి స్నేహంగా వుండే వారని గుర్తుచేసుకున్నారు. బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వేల్పుల శౌరి, అధ్యక్షులు పాతకోటి స్టాలిన్ బాబు, కార్యదర్శి చింతా బుజ్జిబాబు, ఉపాధ్యక్షులు వేల్పుల సురేష్ , జాయింట్ సెక్రటరీ రెడపంగు ప్రేమ్ కుమార్, కోశాధికారి పాతకోటి దుర్గా ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవ కుమార్, టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ,ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్‌లో ఎఫ్‌ఎసి తహసీల్దార్లతో ఇబ్బందులు

(మొదటిపేజీ తరువాయి)



Nandigama RDO office

తహసీల్దారులు ఉండడం గమనార్హం. ఇది ఇలా ఉండగా మిగిలిన ఐదు మండలాలైన వీరులపాడు కంచికచర్ల చందర్లపాడు జగ్గయ్యపేట వత్సవాయి మండలాలకు డిప్యూటీ తహసీల్దారులను ఫుల్ ఎడిషనల్ ఛార్జ్ తహసీల్దారుగా రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నే అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా నియమించడం జరిగింది. వీరిలో ఒకరు ఇద్దరు మినహాయిస్తే మిగిలిన ఎఫ్ ఎ సి తహసీల్దార్ లు సమర్ధవంతంగా రెవిన్యూ సమస్యలను పరిష్కరించలేకపోతున్నారనే విమర్శలు డివిజన్ పరిధిలో బాగా వినిపిస్తున్నాయి. వీరి అసమర్ధత వలనే డివిజన్లో ఎక్కువగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులు ( పీజీఆర్ఎస్) జిల్లా ఉన్నత అధికారులకు చేరుతున్నాయి. డివిజన్లో మొత్తం ఆరు తహసీల్దార్ పోస్టులు ఖాళీగా ఉండటంతో వీరి స్థానంలో పనిచేస్తున్న ఎఫ్ఎసిల వలన రెవెన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ కి కొంత తలపోటు తప్పడం లేదు. ముఖ్యంగా సమస్యాత్మక మండలంగా ఉన్న జగ్గయ్యపేట మండలానికి సమర్ధవంతమైన తహసీల్దార్ లేకపోవడంతో ఎఫ్ ఎ సి గా ఉన్న తహసీల్దార్ పై అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలతో జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఆర్డీవోకి ఎన్నో ఫిర్యాదులు చేరుతున్నాయని సమాచారం. జగ్గయ్యపేట రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 528/2 లో గల 2.72య మరియు తొర్రగుంటపాలెం రెవిన్యూ పరిధిలో సర్వే నబర్ 2 ఉన్న ప్రభుత్వ భూమిని ఒక సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగికి కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తుల పేరున రెవిన్యూ రికార్డులను మార్చటంలో భారీ స్థాయిలో అవినీతి జరిగినట్లు వినికిడి, అంతేకాక జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ, వేదాద్రి , ధర్మవర్పాడు తండా, జయంతిపురం తదితర గ్రామాల రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను వివిధ సిమెంటు ఫ్యాక్టరీలకు రికార్డులు మార్చినందుకు మండల రెవెన్యూ అధికారితో పాటు వీఆర్వోలు సైతం అవినీతి పాల్పడుతు న్నట్లు తెలుస్తోంది. అలాగే వత్సవాయి మండలం ఎఫ్ఎసి తహసీల్దార్ కు రెవిన్యూ పట్ల సరైన అవగాహన లేకపోవడంతో ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగలేక సొమ్మసిల్లిపోతున్నారు అలాగే క్రింది స్థాయి సిబ్బంది అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు ఈ కార్యాలయంలో పని జరగాలంటే జేబులు నిండా డబ్బులు ఉండాలి లేదా రాజకీయ నాయకుడు అయి ఉండాలి అలాంటి వారికే ఇక్కడ పని జరుగుతుంది అనే విమర్శలు ఉన్నాయి.

**ఎఫ్.ఎ. సి తహసీల్దార్ల కన్నుసన్నలలో ఇసుక మట్టి యధేచ్ఛగా అక్రమ రవాణా.......**

ఎఫ్ఎసి తహసీల్దార్ లు వారి మండలాల్లో జరిగే ఇసుక మట్టి (గ్రావెల్ ) రేషన్ బియ్యం తదితర అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా కృష్ణానది దాని తీరాన ఉన్న పాలేరు మున్నేరు పరివాహ ప్రాంతాలైన కంచికచర్ల నందిగామ చందర్లపాడు జగ్గయ్యపేట పెనుగంచిప్రోలు తదితర మండలాల నుండి భారీ వాహనాల ద్వారా ఇసుక తెలంగాణ ప్రాంతానికి పగలు రాత్రి అనే తేడా లేకుండా నిత్యం యదేచ్చగా అక్రమ రవాణా జరుగుతుంది అయినప్పటికీ రెవెన్యూ అధికారులు అటువైపు చూసిన దాఖలాలు లేవు. అలాగే గ్రామాలలో ఉన్న చెరువుల నుండి మట్టిని అక్రమ రవాణా చేస్తూ అక్రమార్కులు అక్రమార్చనకు పాల్పడుతున్నప్పటికీ అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం వెనక అంతర్యం ఏమిటో ఉన్నతాధికారులకే అర్థం చేసుకోవాలి. ఈ విధంగా నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలో సమర్ధవంతమైన మండల రెవెన్యూ అధికారులు లేకపోవడంతో డివిజన్ పరిధిలో ఇసుక మట్టి అక్రమ రవాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అక్రమ రవాణాపై సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకున్న నాథుడే (అధికారి ) కరువాయే.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమస్యలు పరిష్కారం అవుతున్నాయా......**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనే కార్యక్రమం దుర్వినియోగం అవుతుందనే అభియోగాలు బాగా వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలను అధికారులు వెంటనే స్పందించి పరిష్కార దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అధికారులు మాత్రం ప్రజా సమస్యల్లో వచ్చిన ఫిర్యాదులను (అర్జీలు) చెత్త బుట్ట బయలు చేస్తున్నారు. అలాగే కొన్ని సమస్యలను పరిష్కరించకుండానే పరిష్కరించినట్లుగా రికార్డులు చూపిస్తున్నారు. దీనివలన సమస్య పరిష్కారం కాకపోగా సమయం వృధా అవుతుందనే ప్రజలు విమర్శిస్తున్నారు. కనుక ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నందిగామ రెవిన్యూ డివిజన్లో సమర్ధవంతమైన తహసీల్దార్లను నియమించి ఈ ప్రాంతంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసి అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# కూటమి ఏడాది పాలనలో పేదవాడి సొంతింటి కల ఛిద్రం...

## వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి చేనేత విభాగం పెంటి శ్రీనివాస్ రావు



**జగ్గయ్యపేట జూన్ 8 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరలేదని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి చేనేత విభాగం పెంటి శ్రీనివాస్ రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ప్రభుత్వం ఏం చేసింది నేడు ప్రభుత్వం ఏం చేస్తున్నది అనే ప్రతి అంశానికి చర్చ జరుగుతున్న నేపథ్యంలో నేడు గృహ నిర్మాణంపై విశ్లేషణ..

**నాడు వైయస్సార్ సిపి ప్రభుత్వంలో..** కులం, మతం, వర్గం, ప్రాంత,పార్టీ బేధం లేకుండా పేదలందరికీ గ్రామాల్లో సెంటున్నర,పట్టణాల్లో సెంటు స్థలాన్ని నాటి సీఎం వైఎస్ జగన్మోహ్రెడ్డి అందజేశారు. ఎన్నో లక్షల మందికి సొంతింటి కలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారు. 33 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు 22 లక్షల గృహ నిర్మాణాలు ఇవ్వడమే.కాకుండా గృహ నిర్మాణాలకు రూ. 2లక్షలు ఆర్థికసాయం అందజేశారు. ఇసుక,స్టీలు,ఇటుక,సిమెంట్ ఫ్రీగా అందజేశారు.ఇళ్లు పూర్తయిన తర్వాత లబ్దిదారులైన మహిళల పేరుతోనే రూపాయికే వారిపేరుపై రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారు. దీంతో పాటు ఐదేళ్లు గడిచిన పిమ్మట వాటిని మరొకరికి విక్రయిం చుకునే వెసులుబాటు కల్పించారు. గత వైఎస్సార్ సీపీ హయాంలో ఎంతోమంది సొంతిల్లు కట్టుకుని ఆనందంగా ఉన్నారు.. గత ప్రభుత్వంలో ఊర్లకు ఊళ్లే నిర్మాణం జరిగింది.

**నేడు కూటమి ప్రభుత్వంలో...** అధికారంలోకి వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల స్థలం ఇస్తామని చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఊరూరా ఊదరగొట్టాడు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఒక్కరికీ ఒక్క సెంటు స్థలం ఇచ్చింది లేదు. అర్హులైన పేదలు గత ఏడాదిగా ఇళ్ల స్థలం కావాలంటూ అది కారులకు అర్జీలు అందజేస్తూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.. అర్జీలు బుట్టదాఖలే తప్ప ఒక్కటీ పరిష్కారానికి నోచుకుంది లేదు..

పేదలకు స్థలాలివ్వకపోగా, గత ప్రభుత్వంలో ప్రారంభమైన ఇళ్ల నిర్మాణాలపైనా కూటమి ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది.. పట్టణాల్లో రెండు గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని ఎన్నికల్లో హామీ..! పట్టణాల్లో టిట్ కో గృహస్తులు ఆశలు అడియాశలు అయినాయి.ఏడాదిగా అన్ని గ్రీవెన్సుల్లోనూ అర్జీలు, అధికారులకు వినతులు..! అయినా ప్రయోజనం శూన్యం..! అని సెంటు స్థలమైనా ఇవ్వని కూటమి ప్రభుత్వం..!ఇళ్లకోసం వేలాదిగా ఎదురుచూస్తున్న పేదలు..! సొంతిల్లు లేక అద్దె ఇళ్లల్లో పేదల ఇక్కట్లు..! జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపైనా మౌలిక సదుపాయాలపై చిన్నచూపు..! సొంతిల్లు అనేది పేద, మధ్యత రగతి ప్రజలకు ఒక కల ఆ కలలను నేటి కూటమి ప్రభుత్వం కల్లలుగా చేసింది. తాము అధికారంలోకి వస్తే.. పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థరాలు ఇస్తామంటూ మహిళలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంతవరకు ఏ ఒక్కరికీ సెంటు స్థలం ఇచ్చిన దాఖలాలు లేవు. తమకు ఇళ్ల స్థలాలు కావాలంటూ అర్హులైన పేదలు ఏడాదిగా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అర్జీలు అందజేస్తున్నారు. అయితే. వాటిలో ఏ ఒక్కటీ పరిష్కరం కాకపోగా..ఆవన్నీ బుట్ట దాఖలుగా మిగిలిపోతున్నాయి.

# ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయ ముట్టడి






**వెబ్ కౌన్సిలింగ్ వద్దు, మాన్యువల్ కౌన్సిలింగ్ ముద్దు**

**మాట తప్పిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ అంటూ**

**ఉపాధ్యాయ సంఘాల ఆర్తనాదాలు**

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ న్యాయం చేయాలి**

**ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అసలే ఆదివారం.... మండే ఎండల్లో సైతం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ సంఘాలు ఐక్య వేదికగా ఏర్పడి ముక్త కంఠంతో కృష్ణాజిల్లా డి ఈ ఓ కార్యాలయాన్ని ముట్టడించారు. వెబ్ కౌన్సిల్ వద్దు, మాన్యువల్ కౌన్సిలింగ్ ముద్దు.. ఇచ్చిన మాట తప్పొద్దు.. అనే నినాదాలతో, డీఈఓ కార్యాలయ ప్రాంగణం దద్దరిల్లింది. అసంఖ్యాకంగా విచ్చేసిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను కట్టడి చేయడం ఎవరితరం కాలేదు. మా న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఐక్య కంఠంతో నినదించారు. వెబ్ కౌన్సిలింగ్ వల్ల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారని, కొంతమందికి అవగాహన లేక, వెబ్ కౌన్సిలింగ్ వల్ల అన్యాయం జరిగే ఆస్కారం ఉందని ఉపాధ్యాయ ఐక్యవేదిక ఆవేదన వ్యక్తం చేసింది. పి ఆర్ టి యు, ఏపీటిఎఫ్ రెండు సంఘాలు,ఎస్ టి యు, యుటిఎఫ్ సంఘ జిల్లా నాయకులు, మండల నాయకులు, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ఐక్య కంఠంతో ఉపాధ్యాయ ఐక్య వేదికపై తమ ఆగ్రహావేశాలను వెళ్లగక్కారు.ప్రమోషన్ బదిలీలు మాత్రమే మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించి, అధికారులు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించలేక చేతులెత్తేసారని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు తప్పనిసరిగా మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఉపాధ్యాయ సంఘాలతో జరిగిన చర్చలలో హామీ ఇచ్చారని, కనీసం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోవడం విడ్డూరంగా ఉందని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పెద్ది బోయిన శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్టీఆర్ జిల్లా పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి ఎస్ రాఘవ రాజు మాట్లాడుతూ మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించకపోతే, 'తగ్గేదేలే ' అని నినందించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షౌకత్ హుస్సేన్ మాట్లాడుతూ గతంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తో జరిగిన చర్చలలో, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు తప్పనిసరిగా మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని మాట ఇచ్చి,మడం తప్పారని, ఆరోపించారు.ఎస్ టి యు నాయకులు కొమ్ము ప్రసాద్ మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునేలాగా, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఏపీటిఎఫ్ నాయకులు లంకేష్ మాట్లాడుతూ మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తాం! అనే మాట ఇచ్చేవరకు డీఈఓ కార్యాలయం వద్దే ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని తమకు తగిన న్యాయం చేయాలని, న్యాయం జరగని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ సందర్భంగా డిఇఓ పివిజే రామారావు మాట్లాడుతూ నిన్నటి వరకు ప్రమోషన్ కౌన్సిలింగ్ లు మాన్యువల్ గానే నిర్వహించామని, అర్ధరాత్రి దాటిపోయినా, తాము కౌన్సిలింగ్ లో ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి పారదర్శకంగా కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించామన్నారు. మాన్యువల్ కౌన్సిలింగ్, వెబ్ కౌన్సిలింగ్ లకు పెద్ద తేడా లేదని, వెబ్ కౌన్సిలింగ్ వల్లే ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని, రామారావు తెలిపారు.

దీనికి ప్రతి స్పందనగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కమిషనర్ మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని హామీ ఇస్తే, మీరు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించడం కుదరదు అనడం సహేతుకంగా లేదని, ప్రభుత్వ ఉత్తర్వులను తూ.చ తప్పక పాటించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, తమకు న్యాయం జరిగే వరకూ తాము ఈ పోరాటం ఆపబోమని ఉమ్మడి పోరాటం, ఐక్య వేదిక పక్షాన న్యాయబద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు. తక్షణం ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించి న్యాయం చేయాలని డీఈఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ముక్తకంఠంతో నినదించారు. డిఈఓ కార్యాలయం ముట్టడి చేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అరెస్టు చేయ వద్దని పైనుండి ఆదేశాలు వచ్చినట్లుగా తెలుస్తోంది. కానీ ఉపాధ్యాయులకు పోలీసులకు మధ్య వాగ్వాదం నడుస్తోంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు బి కనకారావు, జె. లెనిన్ బాబు, ఎం మనోహర్, కోసూరు రాజశేఖర్, అంబటిపూడి సుబ్రహ్మణ్యం, విశ్వనాథపల్లి సాంబశివరావు, నున్న రాంబాబు, రాఘవ రాజు, దిమిటి శ్రీనివాసరావు, కే మాధవ రావు, చంద్రశేఖర రావు, ఈశ్వరరావు, గొరిపర్తి నాగరాజు పెద్ద ఎత్తున ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఆదివారం పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఇకపై వివాదాలకు గొడవలకు దూరంగా ఉంటాం..



**నందిగామ, జూన్ 8, మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటివారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఆదివారం నాడు పోలీసు వారు కౌన్సిలింగ్ చేశారు.ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీసు వారు మాట్లాడుతూ నందిగామ టౌన్, మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ వైవిఎల్వి నాయుడు, ఎస్సై శాతకర్ణి, ఇతర సిబ్బంది కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా యరగొర్ల రామారావు




**నందిగామ, జూన్ 8, మేజర్ న్యూస్:** బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గౌరీ మణిగ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె..వి. రంగారావుగా ఎన్టీఆర్ జిల్లా, నందిగామకు చెందిన న్యాయవాది యరగొర్ల రామారావును రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ప్రాక్టీస్ అడ్వకేట్ సొసైటీ యొక్క ఆశయాలను న్యాయవాదుల అందరికీ తెలియపరిచే విధంగా చేస్తానని సొసైటీ ఇంకా బలపడే విధముగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, నన్ను రాష్ట్రస్థాయిలో ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నుకున్నందుకు అధ్యక్షులు గౌరీ మణి కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి రంగారావు కి అభినందనలు తెలిపారు.

## విప్ సౌమ్య సమక్షంలో సింగ్ జన్మదిన వేడుకలు



**నందిగామ జూన్ 8, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో తంగిరాల సౌమ్య వ్యక్తిగత కార్యదర్శి వీర బాబు సింగ్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక నేతలతో కలిసి సింగ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 25 జిల్లాల్లో క్రికెట్ స్టేడియంలు నిర్మించే విధంగా ప్రణాళికలు

**వైజాగ్ స్టేడియంలో ఐదు ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచులు**

**త్వరలో వన్డే ఇంటర్నేషన్ మ్యాచ్ వైజాగ్ స్టేడియంలో జరిగే అవకాశం**

**రెండేళ్లలో ఏసీఏకి రాష్ట్ర వ్యాప్తంగా క్రికెట్ గ్రౌండ్ వుండే విధంగా ప్రణాళిక**

**ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని**





**విజయవాడ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని 25 జిల్లాల్లో క్రికెట్ గ్రౌండ్స్ వుండే విధంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తాము. రాబోయే రెండెళ్లలో ఏసీఏ కి సొంత గ్రౌండ్లు వుండే విధంగా ప్రణాళిక రూపొందించటం జరిగింది. ఏసీఏకి సొంత స్థలాలు వున్న కర్నూల్, నెల్లూరు ప్రాంతాల్లో క్రికెట్ గ్రౌండ్స్ అభివృద్ధి చేస్తున్నాము.వీటితోపాటు మరింత మంది క్రికెట్ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఏపీఎల్ నిర్వహించబోతున్నాము. ఈ ఏపీఎల్‌లో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ఐపీఎల్ లో ఆడే విధంగా కృషి చేస్తామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 72వ యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ విజయవాడ లోని నోవాటెల్ లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఏసీఏ అపెక్స్ సభ్యులతో పాటు, డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇంటర్నేషనల్ ప్లేయర్స్ పాల్గొన్నారు. జనరల్ బాడీ మీటింగ్ అనంతరం ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్, అపెక్స్ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 72వ యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ కి ఏసీఏ సభ్యులందరూ హాజరయ్యారన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగిందన్నారు. ఏసీఏ అధ్యక్షుడిగా తన ఆధ్వర్యంలో జరిగిన మొదటి యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ చాలా బాగా జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎనిమిది నెలల క్రితం ఎంపికైన ఏసీఏ అపెక్స్ బాడీ ఎన్నికైన దగ్గర నుంచి క్రీడాభివృద్ధి కి కృషి చేస్తోందన్నారు. వైజాగ్ లో ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచులు జరిగే విధంగా స్టేడియంను కేవలం 45 రోజుల్లో ఆధునీరకరణ పనులు పూర్తి చేశామన్నారు. వైజాగ్ లో నాలుగు ఐపీఎల్ మ్యాచులు కేటాయించాలని కోరగా, సమయభావం వల్ల రెండు మ్యాచులు మాత్రం జరిగాయన్నారు. స్టేడియం ఆధునీకరణ పనులు చూసి బిసిసిఐ ప్రతినిధులు, ఐసిసిఐ చైర్మన్ జైషా కూడా సంతృప్తి వ్యక్తం చేయటంతో పాటు, జైషా బిసిసిఐకి వైజాగ్ స్టేడియంకి మరిన్నీ మ్యాచులు కేటాయించాలని సూచించటం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా వైజాగ్ స్టేడియంలో ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచులు 5 శాంక్షన్ అయినట్లు తెలిపారు. అదే విధంగా ఇంటర్నేషనల్ వన్డే క్రికెట్ మ్యాచ్ శాంక్షన్ కాబోతుందని తెలిపారు. ఏసీఏ రాబోయే కాలంలో క్రీడాకారులను తయారు చేయటమే కాకుండా క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు, వసతులు కల్పించి వారిని ప్రోత్సహించటమే ధ్యేయంగా పనిచేయనుందన్నారు. రాష్ట్రంలో క్రికెట్ మ్యాచుల నిర్వహణకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందన్నారు. వైజాగ్ లాంటి మంచి స్టేడియం తయారు చేస్తేనే క్రికెట్ మ్యాచులు జరగటంతోపాటు ఫ్రాంఛైజీలు కూడా ఆసక్తి చూపిస్తాయన్నారు. వైజాగ్ స్టేడియంను మరింతగా రెడీ చేసి మరిన్నీ మ్యాచులు , మరిన్నీ ఫ్రాంఛైజీలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు...గత ఎనిమిది నెలలుగా ఏసీఏ చేసిన కృషిని జనరల్ బాడీ మీటింగ్ వచ్చిన సభ్యులు అభినందించారన్నారు. క్రికెట్ క్లబ్ లు కూడా క్రికెట్ పోటీలు నిర్వహించాలని కోరగా సభ్యులు ఆ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారని తెలిపారు.. ఇక నుంచి అన్ని జిల్లా క్రికెట్ అసోసియేషన్స్ గ్రౌండ్స్ లో ఏడాదిలో 200 రోజులు క్రికెట్ మ్యాచులు జరిగే విధంగా ప్రణాళిక రూపొందించటం జరిగిందన్నారు.

**అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి 65 ఎకరాలు**

అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్మించబోయే స్పోర్ట్స్ సిటీలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వుంటుందని ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ క్రికెట్ స్టేడియం గురించి రాష్ర ప్రభుత్వం మాట్లాడుతున్నట్లు తెలిపారు. మంచి వసతులు వున్న స్టేడియం అంతర్జాతీయ స్థాయిలో వుండే విధంగా నిర్మించాలని సంకల్పంతో సీఎం చంద్రబాబు వున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని 65 ఎకరాలు అడగటం జరిగిందన్నారు. అహ్మదాబాద్ స్టేడియం తర్వాత లక్ష మంది వీక్షించే విధంగా అమరావతి రాజధాని ప్రాంతంలో స్టేడియం నిర్మించాలనేది ఏసీఏ ఆలోచన అని చెప్పారు.

ఇప్పటికే ఈ అంశంపై ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, మంత్రి నారా లోకేష్ సహాయంతో ఐసీసీఐ చైర్మన్ జైషా, బిసిసిఐ తో ప్రాథమిక చర్చలు చేయటం జరిగిందన్నారు. త్వరలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కి స్థలం రాగానే దానిపై నిర్ణయం జరుగుతుంది. బిసిసిఐ సూత్ర ప్రాయంగా అంగీకారం తెలిపిందన్నారు.

**ఫస్ట్ టైమ్ రాష్ట్రంలో వరల్డ్ కప్ క్రికెట్ పోటీలు : సానా సతీష్**

ఈ సమావేశంలో ప్రతి జిల్లాలో క్రికెట్ స్టేడియం కోసం ప్రత్యేకంగా చర్చించటం జరిగిందని ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ తెలిపారు. ప్రతి జిల్లాలో క్రికెట్ గ్రౌండ్ డెవలప్ చేయాలని డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ వాళ్లు ప్రపోజల్ ఇవ్వటం జరిగిందని, ఆ విధంగా ఏసీఏ కృషి చేస్తుందన్నారు. . ఏపీ లో ఫస్ట్ టైమ్ వరల్డ్ కప్ పోటీలు జరగనుండటం ఆనందంగా వుందన్నారు. ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ పోటీలు సెప్టెంబర్ అక్టోబర్ లో జరుగుతాయన్నారు. ఐదు మ్యాచులు కేటాయించినందుకు బిసిసిఐ కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే ఏసీఏ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్లకు ఏడాదికి ఇచ్చే ఫండ్ ను రూ. డబుల్ చేయటం జరిగిందన్నారు. లోకల్ క్రికెట్ డెవలప్మెంట్ కోసం ఇచ్చే ఫండ్ ను 20 లక్షల నుంచి 40 లక్షలు పెంచటం జరిగిందన్నారు.దీని వల్ల క్రికెట్ మరింతగా అబివృద్ధి చెందుతుందని. ఎక్కవగా క్రికెట్ పోటీలు జరుగుతాయన్నారు. వైజాగ్ స్టేడియం 45 రోజల్లో ఆధునీకరణ పనులు పూర్తి అయ్యే విధంగా సహకరించినందుకు అపెక్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.వెంకట రమా ప్రశాంత్ , ట్రెజరర్ దండుమూడి శ్రీనివాసరావు , కౌన్సిలర్ దంతు విష్ణు తేజ , మేల్ రిప్రజెంటివ్ ప్రసన్న కుమార్, ఫిమేల్ రిప్రజెంటివ్ గీత , ఇంటర్నేషనల్ ప్లేయర్స్ ఎమ్మెస్ కే ప్రసాద్ , ఆర్. కల్పన డిస్ట్రిక్ క్రికెటర్ అసోసియేషన్ ప్రతినిధులు, అపెక్స్ సభ్యులు పాల్గొన్నారు.



## 80 మందికి లయన్స్ ఉచిత మధుమేహ శిబిర సేవలు

**గుడ్లవల్లేరు జూన్ 8 మేజర్ న్యూస్ :** ఆదివారం గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్‌లో ఉచిత మధుమేహ వ్యాధి చికిత్స శిబిరం లయన్ నర్రా గంగాధరరావు, లయన్ వల్లభనేని రామకృష్ణ, లయన్ కొసరాజు బాపయ్యచౌదరి ల ఆర్థిక సహకారంతో లయన్ మూల్పూరి సుధాకర్ పర్యవేక్షణలో జరిగినది. డాక్టర్ గవిర్నేని రజని మధుమేహ పరీక్షలు చేయగా 80 మంది మధుమేహకులు హాజరైనారు. లయన్ ప్రముఖులు నిమ్మగడ్డ శశికళ, వైపీసీ ప్రసాద్, జంగం మోహనరావు, సూరపనేని పరంధామయ్య, చాపరాల రాజశేఖర్, మూల్పూరి సుధాకర్ పాల్గొన్నారు..

## షైనింగ్ స్టార్ అవార్డుకు కొమ్మారెడ్డి విద్యార్థి ఎంపిక



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** ఎస్.ఎస్.సి-2025 పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం వారు ఇచ్చే షైనింగ్ స్టార్ అవార్డుకు కొమ్మారెడ్డి విద్యార్థిని అజ్మీరా హనీశ్రీ ఎంపికైంది. ఈ విద్యార్థినికి సోమవారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్, మచిలీపట్నంలో జరిగే కార్యక్రమంలో 20,000 రూపాయలు నగదు, సర్టిఫికెట్, మెమెంటోలను అందజేయనున్నారు. ఇంతటి అద్భుత ప్రతిభ కనపరిచిన విద్యార్థినిని, ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, కరెస్పాండెంట్ కె. యస్. వి.జి శోభ, యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు అభినందించారు.



## దేవరమ్మ సంబరంలో ఎమ్మెల్యే కుమార్ రాజా

**తోట్లవల్లూరు జూన్ 8 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గురువిందపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన బాసంశెట్టి వారి దేవరమ్మ సంబరంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దులమ్మ తల్లికి వరద పాశం





**కంచికచర్ల జూన్ 8 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామ శివారు అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న మద్దులమ్మ తల్లికి గ్రామస్తులు ఆదివారం వరద పాశం పోశారు. భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని పోటెత్తారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ అమ్మవారికి వరద పాశం కార్యక్రమం నిర్వహించడం వల్ల వర్షాలు కురుస్తాయని, పంటలు పుష్కలంగా పండుతాయని నమ్మకమని వారు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక ఎస్సై బి రాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. స్థానికులు భక్తులు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకొండలమ్మకు భక్తుల మొక్కుబడులు, పాలపొంగళ్ళు







**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం సందర్భముగా అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారిని సుమారు 25,000 మంది పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఉచితముగా మజ్జిగ, ప్రసాదము, త్రాగు నీరు, ఏర్పాటు చేసినారు. దేవస్థానము పరిసర ప్రాంతములలో శానిటేషన్, భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# జల క్రీడల శిక్షణ కేంద్ర నిర్మాణ లక్ష్యం నెరవేరుతోంది








**నాగాయలంక మేజర్ న్యూస్ :** వాటర్ స్పోర్ట్స్ అకాడమీ, వసతి గృహాల్లో పనుల పురోగతి పరిశీలించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ జల క్రీడల శిక్షణ కేంద్ర నిర్మాణ లక్ష్యం నెరవేరుతోందని ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నాగాయలంకలో అభివృద్ధి పనులను ఆకస్మిక పరిశీలనలు చేశారు. కృష్ణానది తీరంలో ఎమ్మెల్యే కృషితో ఈ ఏడాది మార్చ్ 11వ తేదీ పునః ప్రారంభమైన వాటర్ స్పోర్ట్స్ అకాడమీ భవన నిర్మాణ పనుల పురోగతిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల క్రీడల్లో దేశానికి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు తెచ్చిపెట్టే స్థాయి ప్రతిభ కలిగిన క్రీడాకారులకు నిలయమైన ఈ ప్రాంతంలో ఈ అకాడమీ నిర్మాణం పూర్తి చేయాల్సిన ఆవశ్యకత, ప్రాధాన్యత గుర్తించిన కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ ట్రస్ట్ ద్వారా రూ.రెండు కోట్లు మంజూరు చేయటంతో అకాడమీ నిర్మాణ లక్ష్యం నెరవేరుతోందన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నాగాయలంకలో వసతి గృహాలు పరిశీలించారు. రూ. 15.50 లక్షలతో బీసీ బాలికల వసతి గృహంలో చేపట్టిన అభివృద్ధి పనులు, రూ. 7.60 లక్షలతో సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. వసతి గృహాల్లో ఉండే పేద విద్యార్థుల కోసం చేపట్టిన ఈ పనులు సకాలంలో పూర్తి చేయాల్సిన అధికారులు బాధ్యతగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ త్వరలో అక్రెడిటేషన్లు మంజూరు చేస్తాం...



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ త్వ రలో అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్ధ సారథి తెలిపారు. శనివారం రాత్రి మంగినపూడి బీచ్ ఫెస్టివల్ లో మంత్రిని కలిసిన ఏపీ యం పీ ఎ నాయకులు కు ఈ మేరకు మంత్రి హామీ ఇచ్చారు. శనివారం రాత్రి బీచ్ ఫెస్టివల్ వద్ద జరిగిన విలేఖరుల సమావేశం అనంతరం మంత్రి పార్థ సారథి, రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి నారాయణ లకు జర్నలిస్టులు సమస్యలపై ఏపీ యం పీ ఏ తరుపున వినతి పత్రం అందచేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నప్పటికీ రాష్ట్రం లో జర్నలిస్టులకు నూతన అక్రెడిటేషనులు మంజూరు చేయటంలో జాప్యం జరుగుచున్నదని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులు అక్రెడిటేషన్ విషయంలో పలు ఇబ్బందులు గురయ్యారని, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం హయంలో కూడా జర్నలిస్టులు అక్రెడిటేషన్ మంజూరు లో సైతం జాప్యం జరుగుతున్నదని, అంతేకాకుండా జర్నలిస్టులుకు సంబంధించిన పలు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డ్స్ కాలపరిమితి మార్చి 2025 తో ముగిసినప్ప టికీ వాటిని రెన్యువల్ చేయలేదని, కావున వాటిని వెంటనే రెన్యువల్ చేయాలని కోరారు. జర్నలిస్టుల ఇన్సూరెన్స్ కూడా పెండింగ్ లో ఉన్నదని, దానిని వెంటనే పరిష్కరించాలని కోరారు. పలు రాష్ట్రాల్లో అమలులో ఉన్న జర్నలిస్టులు పెన్షన్ తరహాలో మన రాష్ట్రంలో కూడా జర్నలిస్టులకు పెన్షన్ అమలు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరుచేసి, గృహ నిర్మాణం చేపట్టాలని కూడా కోరారు. ఏపీ యం పీ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మన్నె సోమేశ్వరరావు, ఏపీ యం పీ ఏ జిల్లా నాయకులు వినయ్, అయ్యప్ప, రాజేష్ తదితరులు మంత్రికి జర్నలిస్టుల సమస్యలపై విజ్ఞాపన పత్రం అందచేశారు.

# మసులా బీచ్ ఫెస్ట్ కు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు



### టూరిజం అభివృద్ధికి ఈ బీచ్ ఫెస్టివల్ తొలి మెట్టు మంత్రులు కొల్లు రవీంద్ర, పి. నారాయణ, కొలుసు పార్థసారథి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మసులా బీచ్ ఫెస్టివల్ కి ఊహకు అందని విధంగా పర్యాటకులు రావడం సంతోషదాయకమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం బీచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్ కి నిర్వహణకు సంబంధించి సీఎం నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారన్నారు. టూరిజం అభివృద్ధికి ఈ బీచ్ ఫెస్టివల్ తొలి మెట్టు అన్నారు. గతంలో బీచ్ ఫెస్టివల్ అంటే గోవాకు, శ్రీలంకు వెళ్లాల్సి వచ్చేదని... ఇప్పుడు ఆ అవసరం లేదన్నారు. అమరావతి నిర్మాణానికి మచిలీపట్నం బీచ్ దగ్గరగా ఉందన్నారు. పోర్టు కూడా త్వరలో అందుబాటులోకి రానుందన్నారు. అమరావతి మహిళలపై జరుగుతున్న దుష్ప్రచారంపై మాట్లాడుతూ దుర్మార్గమైన వ్యక్తులు ఇటువంటి మాటలు మాట్లాడతారన్నారు. ఓటుతో ప్రజలు ఛీ కొట్టినా వారికి సిగ్గు రాలేదన్నారు. మహిళలు అనే గౌరవం కూడా వారికి లేదన్నారు. మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ ని ఎంతో అద్భుతంగా చేస్తున్నారన్నారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత నేను రిలాక్స్ అయ్యానన్నారు. 80 అడుగుల ఎత్తుతో గేట్ వే ఆఫ్ నిర్మాణం చేశారన్నారు. 10 ఏళ్ల వరకు ఎవరు కదపలేని విధంగా నిర్మాణ చేశారన్నారు. రోల్డ్ గోల్డ్, కలంకారి, వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సినీ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. 24 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు వచ్చారన్నారు. 2018లో నిర్వహించిన బీచ్ ఫెస్టివల్ కి 10 లక్షల మంది వచ్చారన్నారు. ఈసారి 20 లక్షల మంది పర్యాటకులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.. సీఎం చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. రాష్ట్రాల అభివృద్ధిలో పర్యాటక రంగం కీలకమైందన్నారు. మాజీ సీఎం జగన్ కి ఆర్థిక వ్యవస్థ మీద అవగాహన లేదన్నారు. వైసీపీ హయాంలో ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేశారన్నారు. 10 లక్షల కోట్ల అప్పులు చేశాదన్నారు. ప్రతి మీటింగ్ లో కూడా పర్యాటక రంగంలో కొత్త ప్రాజెక్టులు ఏమన్నా వచ్చాయో అని సీఎం చంద్రబాబు అడుగుతారన్నారు. రాష్ట్రానికి 8 వేల 500 కోట్లు అమృత స్కిన్ కింద కేంద్రం ఇచ్చిందన్నారు. మచిలీపట్నం డంపింగ్ యార్డు పనులు జరుగుతున్నాయ న్నారు. అక్టోబర్ 2కి పూర్తి చేస్తామన్నారు. సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్ధ సారథి మాట్లాడుతూ కృష్ణాజిల్లా వాసిని అయినా బీచ్ ఫెస్టివల్ ఇంత ఘనంగా చేస్తారని ఎప్పుడూ చూడలేదన్నారు. కేవలం 5 రోజులకే ఇంత మంది పర్యాటకులు వస్తే ఇక్కడ శాశ్వత ఏర్పాట్లు చేస్తే ఎంత మంది నిత్యం వస్తారన్నారు. టూరిజం అభివృద్ధి చేస్తే రాష్ట్ర జిడిపి పెరుగుతుందన్నారు. ప్రతిపక్ష నేతలు అమరావతి బ్రాండ్ దెబ్బ తియ్యాలని చూస్తున్నారన్నారు. ఆ నేతల తీరును ప్రజలు ఆలోచన చేయాలన్నారు. మంత్రి నారా లోకేశ్ 6 పాలసీలను తీసుకు వచ్చానన్నారు... వాటిల్లో ముఖ్యమైనది మహిళల అభ్యున్నతి, మహిళలు కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. సభ్య సమాజం సిగ్గు పడేలా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ప్రపంచం మొత్తం అమరావతి వైపు చూస్తోంది, ప్రపంచంలో పేరెన్నిక కన్న సంస్థలు అమరావతికి వచ్చేందుకు చూస్తున్నారన్నారు. అమరావతిపై లేని కట్టు కథలు సృష్టిస్తున్నారన్నారు. మహిళలపై వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ఇంకా మారకపోతే ఎలా, వారు ఎన్ని ఏడ్పులు ఏడ్చినా రాష్ట్రాభివృది ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ అనిమిని నాయుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.



## గంగానమ్మ సంబరాల్లో గద్దె క్రాంతి కుమార్



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్:** ఆదివారం ఉదయం పటమటలంక గంగానమ్మ దేవాలయంలో జరిగిన గంగానమ్మ సంబరాలు కార్యక్రమాల్లో టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. సంబరాల నిర్వహణ కమిటీ వారికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. గంగానమ్మ సంబరాలు సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి భావంతో వారి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, ఎలమంచిలి దేవేంద్ర, నడకుదుటి సుబ్బరాజు, చిలకలపూడి లక్ష్మీనరసింహారావు, పులి రాము, పొనవల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలకు తెలియజేయాలి



### ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సచివాలయంలో ర్యాలీ జరగాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సదుద్దేశంతో మొదలుపెట్టిన యోగాంధ్ర కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించే క్రమంలో, యోగ వల్ల ప్రజలకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలకు అవగాహన కల్పించేటట్టు నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. ఆదివారం సాయంత్రం శాఖధిపతులు, స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ సోమవారం ఉదయం ప్రతి సచివాలయం యోగా దాని వల్ల ప్రజలకు కలిగే ఆరోగ్య ప్రయోగాలు తెలియపరిచే విధంగా ప్రతి సచివాలయం పరిధిలో ర్యాలీ నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. ప్రజలను ప్రజాప్రతినిధులను భాగస్వామ్ చేస్తూ ఈ రాలిని నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో జోనల్ కమిషనర్లు ర్యాలీ నిర్వహించి ప్రజలకు యోగ వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ప్రధాన ర్యాలీ ఇందిరా గాంధీ మున్సిపల్స్ స్టేడియం కార్పొరేషన్ నుండి బెంజ్ సర్కిల్ వరకు జరగాలని అధికారులను ఆదేశించారు అందుకు అనుగుణంగా అన్నీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చుని ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## అమరావతి ముమ్మాటికి దేవతల రాజధానే.....

**నందిగామ, జూన్ 8, మేజర్ న్యూస్ :**మండలం లోని మునగచెర్ల గ్రామంలో విషపు ఛానల్ సాక్షిలో అమరావతి రాజధానిపై తప్పుడు మాటలు, తప్పుడు కూతలు కూసిన ఊర కుక్కలపై మండిపడిన నందిగామ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ మండిపడ్డారు. అనంతరం మునగచర్ల గ్రామ ప్రజలతో కలిసి కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్టు రఘురాంరాజు, దిష్టిబొమ్మలను దహనం చేసిన చేశారు. ఈ కార్యక్రమంలో మునగచర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లురు నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సర్పంచ్ పంగులూరు నరసింహయ్య, గర్మిటి సురేష్, పెమసాని అశోక్, చంద్ర ప్రసాద్ నల్లజర్ల నాగేశ్వరరావు, బాపట్ల నాగేశ్వరావు, బాపట్ల నారాయణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 105 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, విద్యాసామాగ్రి కిట్లు అందజేత



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి సాలిపేట ఆర్సీఎం చర్చిలో ఆదివారం దివ్య బలి పూజ అనంతరం విజయవాడ మేత్రాసనం సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ తోట సునీల్ రాజ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, రాత పుస్తకాలు, వాటర్ బాటిల్, జామెంట్రీ బాక్స్ లు, తదితర విద్యా సామాగ్రి కిట్లను అందజేశారు. చల్లపల్లి సాలిపేట ఆర్.సి.యం చర్చి పరిధిలోని 12 గ్రామాల విశ్వాసులైన కుటుంబాలకు చెందిన 1 నుంచి 10 తరగతులు చదివే 105 మంది విద్యార్థినీ విద్యార్థులకు రూ.1.05 లక్షలు విలువగల స్కూల్ బ్యాగులు,రాత పుస్తకాలు, విద్యా సామాగ్రిని అందజేశారు. ఫాదర్ తోట సునీల్ రాజ్, సాలిపేట ఆర్.సి.యం చర్చి ఫాదర్ బిరుదు గడ్డ. రవికుమార్ క్రీస్తు వాక్యోపదేశాలను చేశారు. మరియదళ సభ్యులు ప్రార్థన గీతాలను ఆలపించారు.

## ఘనంగా రామోజీరావు ప్రథమ వర్ధంతి వేడుకలు



**పెదపారుపూడి జూన్ 8 మేజర్ న్యూస్ :** వ్యాపారవేత్త, ఈనాడు పత్రిక అధినేత, ఈటీవీ తెలుగు ఛానల్ వ్యవస్థాపకులు చెరుకూరి రామోజీరావు ప్రథమ వర్ధంతి వేడుకలను ఆయన స్వగ్రామమైన పెదపారుపూడిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామ మాజీ సర్పంచ్ లు గారపాటి వీర నాగబాబురావు, గారపాటి శ్రీలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ రామోజీరావు తమ గ్రామంలో జన్మించటమే మాకు ఎంతో గొప్పతనం అని రామోజీ ఫౌండేషన్ ద్వారా గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఉచితంగా ప్రతి ఇంటికి టాప్ కనెక్షన్లు, పశువైద్యశాల, కో ఆపరేటివ్ బ్యాంకు, రోడ్లు వంటి సౌకర్యాలను కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పునుకొల్లు బెనర్జీ, ముక్కుపాటి బాబ్జి, కొనుకొల్లు భాను, వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, పుసునూరి ప్రసాద్, నాగులు, ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజేరులో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఘంటసాల కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పిలుపుమేరకు చల్లపల్లి మండలం మాజేరులో ఆదివారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించి కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియచేశారు. శాస్త్రవేత్తలు డా.జి.కృష్ణవేణి, డా. సత్యప్రియ లలిత, ఎస్.శ్యామలాదేవిలు మాట్లాడుతూ, వరిలో నూతన వరి వంగడాలు, యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షలు, పచ్చిరొట్ట పైర్ల సాగు, ఆవశ్యకతల గురించి తెలియచేశారు. మండల వ్యవసాయశాఖ అధికారిణి జి.సాయిసింధు, ఉద్యానవన శాఖ అధికారిణి కీర్తిలు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయం, ఉద్యానవన పంటలకు సంబంధించిన వివరాలను రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజేరు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ వారి ఇంజనీరింగ్ శాఖ వైఫల్యం మరోసారి బట్టబయలు



### పర్యవేక్షణ లోపభూఇష్టం.. ఏమీజరిగినా చర్యలు శూన్యం

### అగ్నికి హావుతైన తాటాకు పందిళ్లు

### ఫైర్ సిబ్బంది రావటంతో తృటిలో తప్పిన పెను ప్రమాదం

**పెనుగంచిప్రోలు,జూన్ 8,మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ఇంజనీరింగ్ శాఖ లోపు భూ ఇష్టమైన పర్యవేక్షణ మరోసారి బట్టబయలు అయినది. కేవలం నిర్మాణాలు, అక్కడ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాలను గాని, పందిళ్ళను గాని,కార్యకలాపాలను గాని, పర్యవేక్షించటం వీరికి తెలియదు.ఎక్కడెక్కడ పనులు నూతనంగా చేపట్టాలి వాటిల్లో ఏంటి అనేది వీరి యొక్క విధిగా ఉంటుంది.ఇంజనీరింగ్ శాఖలో సుమారు 30 మంది పైబడి ఉంటున్న సిబ్బంది.ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో ఎవరు ఎక్కడ ఉంటారో తెలియదు ఇలాంటి స్థితిలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం అధికారులు ఉన్నారు. ఇక ఈవో తాము ఏం చేస్తున్నారో ఏం చేపిస్తున్నారో కూడా తెలియని స్థితిలో ఉన్నారు. ఈవో వచ్చిన కాలములో ఎన్నో అగాయిత్యాలు జరిగినా పట్టించుకోకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి.అమ్మవారి పెద్ద తిరునాళ్ల, చిన్న తిరుణాల దగ్గర నుంచి ఇప్పటివరకు అనేక అఘాయిత్యాలు అమ్మవారి దేవాలయం వద్ద జరుగుతున్నా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గాని,మంత్రి గాని,ప్రిన్సిపల్ సెక్రెటరీ గాని, ఆ ప్రాంతంలో ఎందుకు పర్యవేక్షించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం లేదు అని భక్తులకు అర్థం కావడం లేదు.అంటే వారి దృష్టిలో ఇవి చిన్న చిన్న తప్పులా ఇలా జరుగుతూనే ఉంటాయా అనేది వారి దీమా నాయేమో అర్థం కావడం లేదు. లోప భూ ఇష్ట మైనటువంటి విధి విధానాలతో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో అధికారులు పనిచేస్తున్నారు. దీనిపై వెంటనే దేవాదాయ శాఖ మంత్రి కానీ ముఖ్యమంత్రి కానీ పూర్తి విచారణ జరిపి సంబంధిత వ్యక్తులను డిస్మిస్ చేయాలని భక్తులు,ప్రజలు,వివిధ ధార్మిక సంస్థలు కోరుతున్నాయి.

# మహిళలను కించపరచడంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తెలుగు మహిళలు



**పమిడిముక్కల జూన్ 8 మేజర్ న్యూస్ :** అమరావతిలోని మహిళలను కించపరుస్తూ సాక్షి ఛానల్ లో ప్రసారాలు రావడంపై చర్యలు తీసుకోవాలని తెలుగు మహిళ జిల్లా అధికార ప్రతినిధి మైనేని ఇందిర నేతృత్వంలో నియోజకవర్గంలోని పలువురు మహిళలు పమిడిముక్కల పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఇటీవల సాక్షి ఛానల్ లో జరిగిన డిబేట్లో ప్రజా రాజధాని అయిన అమరావతిపై ద్వేషంతో జర్నలిస్టు ముసుగులో ఏమి చేసినా చెల్లుబాటు అవుతుంది అన్న ధోరణితో కృష్ణంరాజు అనే వ్యక్తి మాట్లాడటాన్ని తాము చాలా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళలను కించపరిచే ఇటువంటి వ్యక్తులపై చట్టపరంగా చర్య తీసుకోవాలని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఈ డిబేట్ కు నాయకత్వం వహించిన కొమ్మినేని శ్రీనివాసరావు, డిబేట్లో పాల్గొన్న ఇతర వ్యక్తులు, ప్రసారం చేసిన సాక్షి ఛానల్ యాజమాన్యం లపై కేసులు నమోదు చేసి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని వారి కోరారు.

రాజధాని అమరావతి పై వారికి ఉన్న అక్కసుతో సంస్కారవంతమైన జర్నలిస్ట్ అని చెప్పుకునే కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలోని మహిళలందరినీ కించపరిచేరినట్టుగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని మహిళలను, అక్కలను, చెల్లెమ్మలను ఈ విధంగా సంబోధించడం క్షమించరాని విషయమని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మహిళలపై తమకు ఉన్న నీచ భావాన్ని వైసిపి అధినేత, నాయకులు విడనాడాలి



**పామర్రు జూన్ 8 మేజర్ న్యూస్ :** రాజధాని ప్రాంతంలోని మహిళలను కించపరుస్తూ సాక్షి ఛానల్లో ప్రసారమైన అంశంపై ఆ పార్టీ నాయకులు ఎవరు నోరు మెదపకపోవడం విచారకరమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. దీని ద్వారా ఆ పార్టీ అధినాయకుడికే కాకుండా నాయకులకు కూడా మహిళలపై ఎటువంటి నీచమైన భావం ఉందో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు, అధినేత జగన్మోహన్ రెడ్డి హుందాగా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ఆ పార్టీ నాయకులు ఎక్కడకు వెళ్లినా మహిళలు తిరగబడతారని ఆయన హెచ్చరించారు. రాజకీయాలలో గతంలో హుందాతనం ఉండేదని ప్రస్తుతం అది పోయిందని, ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేస్తూ విపక్ష నాయకులు చేస్తున్న పనులు ప్రజలు ఛీదరించుకునే స్థితిలో ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా ప్రజలకు మంచి జరగాలి, రాష్ట్రానికి మేలు జరగాలని కొన్ని దశాబ్దాలుగా రాజకీయ నాయకులు హుందాగా వ్యవహరించారని, కానీ ప్రస్తుతం రాజకీయాలను చూస్తుంటే భయమేస్తోందన్నారు.

ప్రస్తుత రాజకీ యాలను జగన్ రెడ్డికి ముందు జగన్ రెడ్డి తరు వాత అని చెప్పుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రాజ ధాని ప్రాంతంలోని తాడికొండ నియోజ కవర్గం దళిత రిజర్వుడు నియోజకవర్గమని, అలాగే చుట్టుపక్కల ఉన్న నాలుగు నియోజ కవర్గాలు బీసీ, బడుగు, బలహీన వర్గాలు, దళితులు ఎక్కు వగా నివసించే నియోజకవర్గాలని ఆయ న పేర్కొ న్నారు. అటువంటి నియోజకవర్గాల్లోని మహిళలను కించపరుస్తూ వేశ్యలుగా ముద్రవేస్తూ సాక్షి ఛానల్లో వికృతంగా ప్రసారం చేయడం చాలా బాధాకరమన్నారు. ఏదైనా గ్రామంలో గాని, నియోజకవర్గంలో అలాగే జిల్లాలో, రాష్ట్రంలో మంచి పని జరిగితే ఓర్వలేనితనం జగన్మోహన్ రెడ్డి దని దానిపై చిలవలు పలవులు చేసి సోషల్ మీడియాలోనూ, తన స్వంత పత్రిక, ఛానల్లోనూ ప్రసారం చేయడం దురలవాటుగా మారిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు, దళితుల పై ఆ పార్టీ నాయకులకు చులకన భావం ఉందని లేకుంటే ఈపాటికి సాక్షి ఛానల్ లో వచ్చిన విశ్లేషణపై ఖండించే వారని ఆయన పేర్కొన్నారు. అటువంటి పరిస్థితి లేకపోవడం చాలా విచారకరమని, ఇప్పటికైనా పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకుని హుందాగా ప్రవర్తించాలని లేకుంటే చట్టపరంగా సాక్షి యాజమాన్యం పైన, విశ్లేషణలో పాల్గొన్న వారిపైన, విశ్లేషణకు నాయకత్వం వహించిన కొమ్మినేని శ్రీనివాసరావు లపై కేసులు నమోదు చేసి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ వైకాపా విపక్ష నేతలు అందరూ కూడా బుద్ధి తెచ్చుకొని మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలని కుమార్ రాజా డిమాండ్ చేశారు.

# ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రా రామారావుకి ఎంపీ ఘన నివాళి



**విజయవాడ మేజర్ న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కీర్తిశేషులు ఎర్రారామారావు చిత్ర పటానికి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఘన నివాళులర్పించారు. ఎర్రా రామారావు దశదిన కార్యక్రమం ఆదివారం చిట్టినగర్ లోని మిల్క్ ఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్. ఎస్ బేగ్, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు తో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎర్రా రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎర్రా రామారావు కుటుంబ సభ్యులకి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎర్రా రామారావు టిడిపి కోసం చేసిన సేవలను కొనియాడారు. టిడిపి ఎర్రా రామారావును ఎన్నటికీ మర్చిపోదని, ఆయన కుటుంబానికి పార్టీతో పాటు తాను అండగా వుంటానని భరోసా కల్పించారు. ఎర్రా రామారావు ఆత్మకి శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, పశ్చిమ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గ నాయకులు బుదాల నందకుమారి, సంతోష్, అజీద్, సారేపల్లి రాధకృష్ణ, నాగోతి రామారావు, గుర్రం కొండ, కత్తి డెవిడ్, కుప్పుల గంగాధర రెడ్డి, జాహీద్, ఎస్.కె.అన్సార్, ముదిరాజ్ శివాజీ, తాజుద్దీన్, డి.ప్రభుదాస్ లతో తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నాటికి రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి యోగాసనాలు నేర్పించాలనే లక్ష్యంతో నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోంది. ఇదే విధంగా ఎన్‌టీఆర్ జిల్లాలో కనీసం పది లక్షల మందికి యోగాను నేర్పించేందుకు గ్రామ, వార్డు సచివాలయం స్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతో థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భారతదేశ వారసత్వ సంపద అయిన యోగాను సమాజంలోని ప్రతి వర్గానికి చేరువచేసేందుకు రోజుకో వర్గ ప్రజలతో థీమ్ యోగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయుష్ శాఖ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ, నందిగామ, తిరువూరు డివిజన్‌లోని వివిధ వృద్ధాశ్రమాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు జరిగాయి. విజయవాడ సీతారాంపురంలోని మమత సీనియర్ సిటిజన్ హోమ్, కేవీ కండ్రికలోని వృద్ధాశ్రమం, గుణదలలోని అమ్మా ఓల్డేజ్ హోంలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ట్రైనర్లు యోగా విశిష్టత గురించి వివరించడంతో పాటు వయోవృద్ధులతో యోగాసనాలు అభ్యసింపజేశారు. సరళ యోగాసనాల ద్వారా ప్రతినిత్యం ఆరోగ్యంగా కొత్త ఉత్తేజంతో ఎలా ఉండొచ్చో వివరించారు. ప్రతిరోజూ తమ దినచర్యలో యోగా, ధ్యానాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్ర మైన ఘంటసాలలో దాతలు సహకారంతో రూ.15 లక్షలుతో నిర్మించిన శ్రీకృష్ణుని ద్వారకా ఆలయంలో నూతన శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్టా మహోత్సవంను ఆదివారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రుత్వికులు చావలి దుర్గా మల్లిఖార్జున దీక్షితులు తోపాటు తిరుపతికి చెందిన 9మంది వేద పండితులు హోమగుండాల వద్ద శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు జరిపారు. జైపూర్ నుంచి తెచ్చిన పాలరాతి శ్రీకృష్ణుని విగ్రహదాత గొరిపర్తి సతీష్ కుమార్, ఆలయంలో పాలరాతి పేర్పుడు దాత గోళ్ల శ్రీనివాసరావు, ఆలయ పంచలోహ శిఖర దాత గొరిపర్తి రాజేష్, ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు పి.పిచ్చేశ్వరరావు, వి.రామ్మోహనరావు, ఆలయ కమిటీ సభ్యులు పూజా కార్యక్రమాలను పరిశీలించారు. ఘంటసాలకు చెందిన బాలభక్త సమాజంచే నిర్వహించిన మురళీ కోలాట భజన పలువురిని అలరించింది. 3వేల మందికి పూగా అన్నసమారాధన జరిగింది.

## కృష్ణంరాజు, కొమ్మినేనిలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**నందిగామ, జూన్ 8, మేజర్ న్యూస్:** పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో అమరావతి గురించి సాక్షి డిబేట్లో అమరావతి వేశ్యల రాజధాని గా మాట్లాడి,అమరావతి ప్రాంత పరిసర ప్రాంత ప్రజల మనోభావాలను కించపరుస్తూ, మరి ముఖ్యంగా స్త్రీల మనోభావాలను పరుస్తున్న కృష్ణంరాజు,కొమ్మినేని శ్రీనివాసరావు పై చర్యలు తీసుకోవాల్సిందిగా అమరావతి ప్రాంత పరిరక్షణ కమిటీ సభ్యులు, పోలీస్ స్టేషన్ లో చట్టపరమైన చర్యలు తీసుకోవలసినదిగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వైయస్ బాబు, అమ్మినేని జ్వాలా ప్రసాద్, మండవ శ్రీను, ఏపూరి నాగేశ్వరరావు, సజ్జ అజయ్, చాలా సురేష్, ఉన్నం సాయి చందు, చావా గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## యోగ సాధనతో మానసిక ఒత్తిడిలకు దూరం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా జడ్పీ కన్వెన్షన్ హాలులో ఆదివారం ఉదయం సీనియర్ సిటిజన్స్ తో యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు.యోగాసభ యోగ సీనియర్ గురువులు ఘంటసాల గురునాథబాబు, ముదిగొండ శాస్త్రి, మద్దెల చింతయ్య, ఆయుష్ శాఖ పోతన శాస్త్రి ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా నెల రోజుల పాటు జిల్లా లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులను భాగస్వామ్యం చేశామన్నారు. యోగ సాధన చేస్తున్న వారికి చక్కటి ఆరోగ్యం చేకూరుతుందన్నారు.ఈనెల 9 వ తేదీ సోమవారం ఉదయం 6 గంటలకు లక్ష్మీ టాకీస్ సెంటర్ నుంచి జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలు వరకు యోగ ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ వాహిని, యోగ సాధకులు పాల్గొన్నారు.

## టీడీపీ క్లస్టర్ హెడ్ లక్ష్మీనారాయణ హఠాన్మరణం

**పమిడిముక్కల జూట్ 8 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ హెడ్, పమిడిముక్కల గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు బోలెం లక్ష్మీనారాయణ తాతారావు ఆదివారం హఠాన్మరణం చెందారు. తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని కృషి చేసి, స్వార్థం ఎరగని నిస్వార్థపరుడు తాతారావు అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటని మండల పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఈ సందర్భంగా మండల పార్టీ తరఫున నాయకులు పేర్కొన్నారు.

# నియోజకవర్గంలో ఎవరు కంపెనీ ఏర్పాటు చేస్తానన్నా నేను సహకరిస్తా...

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం, జూన్ 8, మేజర్ న్యూస్:** గన్నవరం నియోజకవర్గంలో పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఆదివారం ఉంగుటూరు మండలం వెన్నుతుల గ్రామంలో పామర్తి సుబ్బారావు తన స్నేహితులతో కలిసి స్థాపించిన (యూపిఎస్) యూనివర్సల్ ప్రింట్ సిస్టమ్ కంపెనీని లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత కంపెనీ ఆవరణలో ఈనెల 5 న ప్రతిష్టించిన ఆంజనేయ స్వామి గుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ.. స్నేహితులతో కలిసి ప్రారంభించిన ఈ కంపెని వృద్ధిలోకి రావాలని అన్నారు. యుపిఎస్ యూనివర్సల్ ఫ్రింట్ సిస్టం కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ సూరంపల్లి గ్రామంలో, ఇటు వెన్నూ తల గ్రామంలో ఈ కంపెనీని ప్రారంభించడం శుభపరినామమని దీనివలన ఎంతోమందికి ఉపాధి కలుగుతుందని ఆ కంపెనీ యాజమాన్యాన్ని అభినందించిన యార్లగడ్డ వెంకట్రావు. గన్నవరం నియోజవర్గం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని, ఇప్పటికే మల్లవల్లి పారిశ్రామిక వాడలో మంచి మంచి కంపెనీలు రావటంతో ఎంతోమందికి ఉపాధి కలిగిందని, అలాగే మన తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాదు లోనే జీడిమెట్ల లాగా మల్లవల్లి కూడా మంచి కంపెనీలు వస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ కి తలమానికంగా ఉంటుందని ఆయన అన్నారు. గన్నవరం నియోజవర్గం అభివృద్ధి ఎజెండగా పనిచేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఎన్నికల ముందు యువతకి ఉపాధి కల్పిస్తానని చెప్పా, అదే దిశగా పనిచేస్తున్న తన నియోజకవర్గంలో ఎవరు కంపెనీ ఏర్పాటు చేస్తానన్నా నేను సహకరిస్తా అని ఆయన అన్నారు. అలాగే గ్రామాల్లోని రైతు సోదరులు చెరువుల మట్టిని పొలాల్లోకి మెరక చేసుకోవడానికి అవకాశం వచ్చిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు, సమీప గ్రామాల ప్రజలు, కంపెనీ ప్రతినిధులు, యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.



## షైనింగ్ స్టార్ ప్రతిభ పరిష్కారాలకు ఎంపికైన జీసస్ విద్యార్థులు

**పమిడిముక్కల జూన్ 8 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యాప్తికి చేస్తున్న కృషిలో భాగంగా నూతనంగా ప్రకటించిన షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులకు మండల పరిధిలోని జీసస్ పబ్లిక్ స్కూల్ కు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఈ పాఠశాల విద్యార్థులు ఆరుగురు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ గద్దె తారలీల విద్యార్థులను అభినందించారు. గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారు. ఈ పాఠశాల విద్యార్థులు జువేరియా ఫిర్దోస్ (579), జి.దుర్గా ప్రకాష్ (575), కె.యామిని (575), ఎం. చరిత్ర శ్రీ (572), పి.వినీత (570), ఎం.వెంకట కౌశిక్ (520) మార్కులు సాధించి ఈ పురస్కారాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తారలీల తెలిపారు. అలాగే మండల పరిధిలోని ఎంకే స్కూల్ విద్యార్థి శ్రీరామ్ శిరీష కూడా ఈ ప్రతిభా పురస్కారానికి ఎంపికైంది.

## వైభవంగా రెడ్డంకమ్మ తల్లి జాతర



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక తొమ్మిదవ వార్డులో కొలువై ఉన్న బట్టు వారి కులదైవం రెడ్డంకమ్మ తల్లి వార్షిక జాతర అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు వందలాదిగా తరలివచ్చి తమ తమ ముక్కుబడులను తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు బట్టు నరసింహారావు అమ్మవారికి వేకువజామునే ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. బట్టు వారి వంశీయులు దేశ విదేశాలలో ఉన్న వారి సైతం కుటుంబ సమేతంగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యములు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 5000 మంది భక్తులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేయగా భక్తులు భారీగా మేక, గొర్రెపోతులను అమ్మవారికి బలిచ్చారు ఈనెల 5వ తేదీ గురువారం అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా బట్టు వారి వంశీయులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి వార్షిక జాతర పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని రంగురంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ స్వయంగా పరిరక్షించింది

## వేశ్యల రాజధాని వ్యాఖ్యలపై భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్ డిబేట్ లో చేసిన వ్యాఖ్యలపై అవనిగడ్డ నియోజవర్గ తెలుగు తమ్ముళు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిజం ముసుగులో అమరావతి ప్రాంత మహిళలను అవమానపరిచేలా,వారి అత్మ గౌరవాన్ని దెబ్బ తీసేలా వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసుల చిత్రపటాలను చెప్పులతో కొడుతూ ప్రధాన సెంటర్లో నిరసన తెలియజేసారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొమ్మినేని శ్రీనివాస్, కృష్ణంరాజుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాసరావు నియోజవర్గ నాయకులు బొబ్బా గోవర్ధన్ నేతృత్వంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొమ్మినేని శ్రీనివాస్ కృష్ణంరాజుల చిత్రపటాలను, సాక్షి ప్రతులను అవనిగడ్డ తహసిల్దార్ కార్యాలయం సమీపంలో తగుల పెట్టారు. ఈ సందర్భంగా కనపర్తి మాట్లాడుతూ అమరావతి వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు పైన కేయస్సార్ లైవ్ షో నిర్వాహకుడు కొమ్మినేని శ్రీనివాసుల పై వెంటనే ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గోవర్ధన్ మాట్లాడుతూ అమరావతిని నాశనం చేసేందుకు పథకం ప్రకారం పన్నిన కుట్ర అని అమరావతి మహిళలను కించపరుస్తూ సాక్షి లైవ్ షోలో చేసిన అవమానకర వ్యాఖ్యలకు తక్షణం క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు తెలుగుదేశం నేతలు బండే శ్రీనివాసరావు,మండలి రామ్మోహన్ రావు, బండే రాఘవ, మోర్ల జయలక్ష్మి,పైడిపాముల స్వప్న, బావిశెట్టి కనకదుర్గ,కనగాల రాధ,నారాయణమ్మ, రావి రత్నగిరి, పర్చూరి దుర్గాప్రసాద్, షేక్ బాబావలి, మెగావత్తు గోపి,మేడికొండ విజయ్, ఘంటశాల రాజమోహనరావు,అప్పికట్ల రవీంద్ర బాబు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, గోగినేని బుజ్జి,పిల్లి మల్లికార్జున రావు, బాల కోటేశ్వరరావు,కోట సాయి, బచ్చు రమణ,పూతబోయిన శ్రీనివాసరావు,తోట సూర్యం,రేపల్లె ప్రతాప్,కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత






**ప్రజల సంక్షేమం ఉద్యోగుల బాధ్యత...**

**గత జన్మ పుణ్యఫలమే ఉద్యోగ అవకాశం**

**ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో**

**ఎన్జీజీఓ సంఘం పాత్ర కీలకం**

**వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం. టి.కృష్ణబాబు**

**విజయవాడ జూన్ 8 మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారం ఉద్యోగి బాధ్యతగా భావించాలని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అంతే బాధ్యత తీసుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి మొవ్వ తిరుమల కృష్ణబాబు అన్నారు. తాడేపల్లిలోని సి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఏపీఎన్జీవో సంఘం పూర్వపు అధ్యక్షులు కర్నాటి వెంకట శివా రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం నిర్వహించిన అభినందన సభకు కృష్ణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కె.వి.శివారెడ్డిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు అవసరమైన జీతభత్యాలు, ఇతరప్రయోజనాలను ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా పొందుతున్న మనం ప్రజల సంతృప్తి మేరకు పనిచేయడమే ప్రధాన కర్తవ్యంగాభావించాలన్నారు. గత జన్మలో చేసిన పుణ్యం లోని బ్యాలెన్స్ ఉండటం వల్లే ఈ జన్మలో మనం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నామని ప్రతి ఉద్యోగి గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగులు ప్రజల సమస్యలు పరిష్కరించడం ఎంత భాధ్యత తీసుకుంటారో అదే రీతిలో ప్రభుత్వం కూడా ఉద్యోగుల సంక్షేమం పట్ల శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగం పొందేవరకు ఎంత వినయ విధేయతలతో ఉంటామో ప్రభుత్వ ఉద్యోగం పొందిన తర్వాత కూడా అవే వినయ విధేయతలు ప్రతి ఉద్యోగి కొనసాగించాలన్నారు. ఒక సామాన్య పౌరుడు తమ సమస్యను విన్నవించేందుకు అధికారి వద్దకు వస్తే ఆ అధికారి అతని సమస్య పరిష్కరించలేకపోయినప్పటికీ, అదే విషయాన్ని మర్యాద పూర్వకంగా తెలియజేయడం మన గౌరవాన్ని పెంచుతుందని ప్రతి ఉద్యోగి గుర్తించి అందుకు అనుగుణంగా గౌరవప్రదమైన వ్యవహార శైలితో పౌరులతో వ్యవహరించాలని సూచించారు. పౌరులకు అందించే సేవలలో నాణ్యత లేకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని విషయం ప్రతి ఉద్యోగి గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. కోట్లాదిమంది ఉన్న రాష్ట్రంలో కొంతమందికి మాత్రమే ప్రజలకు సేవలు అందించే అద్భుత అవకాశం వస్తుందన్నారు. గత జన్మలో చేసిన పుణ్యం లోని కొంత భాగమే మనకు దక్కిన ఈ అవకాశం అని ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలన్నారు. లక్షలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులలో అతి తక్కువ మందికి మాత్రమే ఉద్యోగ సంఘంలో నాయకులుగా పనిచేసే అవకాశం వస్తుందన్నారు. ఇటువంటి అవకాశం వచ్చిన ప్రతి ఒక్కరూ తమ పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా ఉద్యోగుల ప్రయోజనాలకే పెద్దపీట వేయడం అభినందనీయమన్నారు. ఏపీ ఎన్జీవో పూర్వపు అధ్యక్షులు కె.వి. శివారెడ్డి తనకు రెండు దశాబ్దాల కాలంగా తెలుసన్నారు. ఉద్యోగుల ప్రయోజనం మినహా సొంత ప్రయోజనాల కోసం ఏనాడూ తన వద్దకు వచ్చింది లేదన్నారు. సభాధ్యక్షులు, ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా శివారెడ్డితో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు.

ముఖ్యంగా బి ఆర్ టి ఎస్ రహదారి ఉద్యమ సమయంలో ఆయన చూపించిన తెగువ ఉద్యోగులు ఎవరూ మర్చిపోరన్నారు. ప్రధానంగా సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యే సందర్భాలలో అవతల వైపు ఎవరున్నా సరే ఉద్యోగుల ప్రయోజనాలే పరమావధిగా సామరస్య పూర్వకంగా, అవసరమైతే తిరుగుబాటు ధోరణిలో మాట్లాడేవారన్నారు. ఒక్కో నాయకుడిలో ఒక్కో లక్షణం ఉంటుందన్నారు. శివారెడ్డి నుంచి తాను ఎన్నో నాయకత్వ లక్షణాలను, తెగింపు ధోరణిని చాలా దగ్గరగా పరిశీలించానన్నారు. ప్రస్తుతం ఆయన స్థానంలో ఉన్న నాపై ఉద్యోగులు పెట్టుకున్న ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. కిందిస్థాయి ఉద్యోగుల గొంతు ప్రభుత్వాన్ని వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎంతోమంది చిన్న స్థాయి ఉద్యోగులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సమయంలో వారి సమస్యలను సావధానంగా వినటంతో వారిలో తమ సమస్య పరిష్కారం అయిపోయినంత ఆనందం కనిపిస్తుందన్నారు. లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్న ఒక సంఘానికి అధ్యక్ష బాధ్యత నిర్వహించడం అంటే వారందరినీ తమ కుటుంబ సభ్యులుగా భావించి, వ్యక్తిగత జీవితం అంటూ లేకుండా ఉద్యోగుల కోసమే తన పూర్తి కాలాన్ని కేటాయించడం ఎంతో కష్టమన్నారు. కానీ ఆ కష్టాన్ని కూడా ఇష్టంగా మార్చుకుని పదవీ విరమణ వయస్సు పూర్తి కావడంతో శివారెడ్డి వదలి పెట్టిన బాధ్యతలను తాను మోస్తున్నానన్నారు. లక్షలాదిమంది ఉద్యోగుల సమస్యలను తీర్చగలిగే స్థితిలో ఉండటం దేవుడిచ్చిన వరం అన్నారు. ఈ బాధ్యతలను సంపూర్ణంగా, సక్రమంగా నిర్వర్తిస్తానని సభాముఖంగా ఉద్యోగులందరికీ మరొకసారి హామీ ఇస్తున్నానన్నారు. గత ప్రభుత్వంలో అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలను సాధించేందుకు మనలో ఐక్యత అవసరమన్నారు. శాసన మండలి మాజీ సభ్యులు, సంఘం పూర్వ అధ్యక్షులు పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనాకాలంలో ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను వివరించాలంటే ఒక రోజు చాలదన్నారు. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా శివారెడ్డి ధైర్యం కోల్పోకుండా తన ముక్కుసూటితనంతో ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు శాయశక్తులా కృషి చేశారన్నారు. ఒక ఉద్యోగ సంఘ నాయకుడిగా తనను నమ్ముకున్న వారికి న్యాయం చేసేందుకు తన పదవీకాలంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న విషయం తనకు తెలుసన్నారు. ఇంత మొండితనంగా ఉద్యోగుల కోసం పోరాడే నాయకులలో ఉన్న పట్టుదల, నిర్భీతి వంటి లక్షణాలను భవిష్యత్తు తరం నాయకులు తెలుసుకొని వారి బాటలో పయనించాలని సూచించారు. సన్మాన గ్రహీత, సంఘం పూర్వపు అధ్యక్షులు కె.వి. శివారెడ్డి మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా తన పదవీకాలంలో ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు ఎంతో శ్రమించానన్నారు. రాష్ట్ర కార్యవర్గంలోని తన సహచర సభ్యులు అందించిన సహకారం మరువలేనన్నారు. తనకన్నా ముందు ఇదే పదవి అధిష్టించిన ఎంతోమంది లబ్ద ప్రతిష్టులైన నాయకులు అందించిన సేవలను, ఎప్పటికప్పుడు గుర్తుంచుకొని నిరంతరం ఉద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేయడం తాను చాలా ఇష్టంగా చేశానన్నారు. ముఖ్యంగా తన ముందు తన నాయకులు నెలకొల్పిన విలువలను కాపాడుకుంటూ వారు నడిచిన బాటలోనే నడిచేందుకు ప్రయత్నించి చాలావరకు సఫలం అయ్యానని తాను భావిస్తున్నానన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనను అభినందించేందుకు నలుమూలల నుంచి వచ్చిన బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. అభినందన సభలో ఖజానా శాఖ డైరెక్టర్ మోహనరావు ఏపీ జేఏసి నేతలు కె ఎస్ ఆర్ ప్రసాద్ ఆర్.హరనాథ్ సి ఎం దాస్ సాయికుమార్ పాము శ్రీను వెంకటేశ్వర్లు చంద్రశేఖర్ రావు వెంకటేష్ ఏపీ ఎన్ జి జి ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.జగదీశ్వరరావు రంజిత్ నాయుడు ఎస్ సుబ్బారెడ్డి రాం ప్రసాద్ శివప్రసాద్ రమణ రాజ్యలక్ష్మి జానకి రాధమ్మ వివిధ జిల్లాల కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అమరావతిని అడ్డుకోవటమే జగన్ ఉద్దేశం

**అమరావతి పై వైసీపీ పెద్ద ఎత్తున విషం చిమ్మే ప్రయత్నం**

**తక్షణమే రాష్ట్ర ప్రజలకి క్షమాపణ చెప్పాలి**

**17వ డివిజన్ టీడీపీ పోలింగ్ బూత్ యూనిట్ కన్వీనర్ ముని పోలిపల్లి**




**కృష్ణలంక మేజర్ న్యూస్ :** ఆదివారం రాణి గారి తోట 17వ డివిజన్ తెలుగుదేశం పార్టీ పోలింగ్ బూతుల యూనిట్ కన్వీనర్ ముని పోలిపల్లి ఆధ్వర్యంలో ఓ ప్రకటన విడుదల చేశారు. 17వ డివిజన్ తెలుగుదేశం పార్టీ పోలింగ్ బూతుల యూనిట్ ఇన్చార్జి ముని పోలిపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా జూన్ 12 నాటికి సంవత్సరం పూర్తి కావస్తున్నటువంటి తరుణంలో ప్రతిపక్ష వైసీపీ అమరావతి పై విషం చిమ్మే ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగుతుంది. అమరావతిని అడ్డుకోవటమే జగన్ ఉద్దేశంగా ఇక్కడ ప్రజలకు అనిపిస్తుంది. ఎందుకని అంటే జూన్ 5 తేదీ సాక్షి న్యూస్ ఛానల్ లో డిబేట్ పెట్టి మరి అమరావతి పై అవాకులు చవాకులు మాట్లాడిస్తున్న సాక్షి యాజమాన్యం తక్షణమే రాష్ట్ర ప్రజలకి క్షమాపణ చెప్పి మాట్లాడినటువంటి సాక్షి ఛానల్ పై డిబేట్లో మాట్లాడినటువంటి కృష్ణంరాజు ఎవరైతే ఉన్నారో రాష్ట్ర ప్రభుత్వం సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. క్రీస్తుపూర్వం శాతకర్ణిలు అనేక దేవాలయాలను కట్టించారు. అమరావతిలోని అమరలింగేశ్వరస్వామి గుడిని పునర్ధరించారు. 1807-09లో మంగళగిరి నరసింహస్వామి దేవాలయానికి 11 అంతస్తుల గాలి గోపురాన్ని నిర్మించిన చరిత్ర ఆనవాలు అక్కడున్నాయ అని అన్నారు.17వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి వేల్పుల శౌరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. అమరావతి నిర్మాణం కొరకు నిర్దిష్టమైన టైం పెట్టుకొని అమరావతి నిర్మాణం 2014 నుండి దగ్గర దగ్గర 10 వేల కోట్లు నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిర్మాణాలు జరిగాయి.ఆ తర్వాత ప్రభుత్వం జగన్ రెడ్డి అమరావతి ఒక ఎడారి అని. స్మశానం అని. భ్రమరావతని. కమ్మవారి రాజధానిని. 33 వేల ఎకరాలు అమరావతికి అవసరం లేదు 500 ఎకరాలు చాలు అని. 2019 నుండి మూడు రాజధానులు మూడు ముక్కలాట ఆడి అమరావతిని సర్వనాశనం చేసినటువంటి జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు అమరావతి కోసం.తర్వాత ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో భారతదేశం ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో. ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్. విద్య ఐటి ఎలక్ట్రానిక్ శాఖలు మంత్రి నారా లోకేష్ సహకారంతో 2024 నుండి సర్వ వేగంగా అమరావతి నిర్మాణాలు పెద్ద ఎత్తున లక్ష కోట్ల అంచనా తో 49 వేల కోట్లు నరేంద్ర మోడీ శంకుస్థాపనలు పునః ప్రారంభించారు లక్షలాదిమంది సాక్ష్యం అమరావతి పునః ప్రారంభం సభ నభూతే నా భవిష్యత్తు అనే రీతిలో జరిగింది అని అన్నారుఈ కార్యక్రమంలో 17వ డివిజన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముని కృష్ణ. 17వ డివిజన్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వేల్పుల గురవయ్య. 17వ డివిజన్ టిడిపి ప్రధాన కార్యదర్శి మొకర అదిబాబు. 17వ డివిజన్ టిడిపి 185వ పోలింగ్ బూత్ కన్వీనర్ కొమ్ము వెంకటేశ్వరరావు (వెంకీ పాస్టర్) తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999